క్లుప్తంగా

కేజీబీవీ విద్యార్థినులకు పతకాలు



హిందీ పరీక్షల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ జ్యోతి

జామి: భారతీయ సమతా హిందీ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి హిందీ పోటీ పరీక్షల్లో కుమరాం కేజీబీవీ (కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం) విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి మొత్తం 115 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో జి.యామిని, వై.గంగ పతి, ఎస్.వాణి గోల్డ్ మెడల్స్, జి.గోపిక, జి.రాధిక, పి.యామిని సిల్వర్ మెడల్స్ సాధించారని ప్రిన్సిపాల్ బి.జ్యోతి గురువారం తెలిపారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయినులు అభినందించారు.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన సదస్సు రేపు

చీపురుపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాల నియంత్రణపై ఈనెల 15న అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఐసీడీఎస్ పీఓ కె.వి.ఎస్. రాజరాజేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హాజరు కానున్న ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళుతున్న మహిళలు

లక్కవరపుకోట: మండల కేంద్రంలోని పట్టాలమ్మ ఆలయ వార్షికోత్సవం రెండో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఏ.శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. గ్రామానికి చెందిన మహిళలు 1,080 కలశాలతో మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం చేశారు.

బ్యాటరీల దొంగల ముఠా అరెస్ట్

గుర్ల: వాహనాల బ్యాటరీలను దొంగలిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు ఎస్ఐ హరిబాబు నాయుడు గురువారం తెలిపారు. మండలంలోని పకీరుకిట్టాలి, దేవునికణపాక, రౌతుపేట గ్రామాల్లో రాత్రి వేళల్లో వాహనాల బ్యాటరీలను నలుగురు వ్యక్తులు దొంగలిస్తున్నట్టు గుర్తించామని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని, వారి నుంచి ఆరు బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

నవధాన్యాల కిట్ల పరిశీలన



నవధాన్యాల కిట్లను పరిశీలిస్తున్న అధికారులు

బొండపల్లి: రైతులకు పంపిణీ చేసేందుకు స్థానిక రైతు భరోసా కేంద్రంలో సిద్ధం చేసిన నవధాన్యాల కిట్లను ప్రకృతి వ్యవసాయం స్టేట్ రీజనల్ లీడ్ ఆఫీసర్ కె.ప్రకాశ్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రైతులు ప్రధాన పంటలు వేసే ముందు నవధాన్యాలు సాగు చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.ఆనంద్, గజపతినగరం ఏఓ సీహెచ్.ధనలక్ష్మి ,ప్రకృతి వ్యవసాయ మండల సిబ్బంది ఉన్నారు.

వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ ఆనంద్‌బాబు

గజపతినగరం రూరల్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా వైద్యశిబిరాన్ని జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణ కళాశాల డీఎస్పీ టి.ఆనంద్‌బాబు ప్రారంభించారు. ఎస్ఆర్ఐ ఆస్పత్రి వైద్యులు ఉదయ్‌కుమార్, ఇతర సిబ్బంది శిబిరంలో సేవలందించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ ఏడు మెగావైద్యశిబిరాలు నిర్వహించామని, అలాగే రక్తదాన శిబిరాల ద్వారా 250 యూనిట్లు రక్తాన్ని సేకరించామని చెప్పారు. స్థానిక సర్పంచ్ పల్లి కావ్య, నాయకులు రెట్టంగి శంకరరావు, రెట్టంగి గోపాల్ పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య



కొత్తవలస: మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



గుర్ల: సీఎం జగన్ సందేశ పత్రాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



దత్తిరాజేరు: పథకాలపై మహిళను ఆరా తీస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: సంక్షేమ పథకాల అమలు, వాటిని అర్హులకు పారదర్శకంగా అందించడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఈ ఘనత సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని విజయనగ రం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని సరయ్యవలసలో సర్పంచ్ సాలాపు లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యే హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో కొందరు ఇళ్లు మంజూరు చేయా లని, విద్యుత్ స్తంభాలు మార్చాలని, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని, అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకుడు సాలాపు పాపారావు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్, విద్యుత్ శాఖ ఏఈ ఆదిత్య, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సారికి అప్పలనాయుడు, నాయకులు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు పోరలిలో..

దత్తిరాజేరు: మండలంలోని పోరలి గ్రామంలో శుక్రవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం ' కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పాల్గొంటారని, అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

జగనన్న పాలన స్వర్ణయుగం

కొత్తవలస: సంక్షేమ రారాజు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణయుగం లాంటిందని, పేద ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎస్. కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. కొత్తవలస మేజర్ పంచాయతీ సచివాలయం-5 పరిధి రాజుపాత్రునిపాలెం గ్రామంలో 'గడప గడపకు' మన ప్రభుత్వం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు మహిళలు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే గడపగడపకూ వెళ్లి గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు అందాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి జయప్రకాష్, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ లెంక లక్ష్మి, నాయకులు ఎం.బాలరాజు, రంది అప్పలనాయుడు, పి.సూరిబాబు, ఎల్.రామన్నపాత్రుడు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

గుర్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు అన్నారు. గోషాడలో గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి , వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, కెంగువ మధుసూదనరావు, రౌతు సత్యనారాయణ, మీసాల సూరినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



మస్తర్లను పరిశీలిస్తున్న ఏపీఓ పెదఅప్పలనాయుడు

మెరకముడిదాం: ఎం.గదబవలస గ్రామంలోని కొత్త చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఉపాధిహామీ పథకం ఏపీఓ ఎస్.పెదఅప్పలనాయుడు గురువారం పరిశీలించారు. ముందుగా వేతనదారుల మస్తర్ల సీట్లను తనిఖీ చేశారు. వేతదారులతో ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పనులను ఉదయం 7 గంటల నుంచి 10:30 వరకు, మళ్లీ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 వరకు చేయాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ వేతనం రూ.272 అందుతుందన్నారు. పని ప్రదేశంలో నీడకోసం టెంట్లు వేయాలని, మెడికల్‌కిట్లతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్,మేట్లకు సూచించారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

మెరకముడిదాం: మండలంలోని ఊటపల్లి గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్‌సెంటర్ భవనాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారని ఎంపీడీఓ పి.రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లానచంద్రశేఖర్ పాల్గొంటారని, కార్యక్రమానికి అన్నిశాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం...

- 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన విధుల్లో చేరిన ఉపాధ్యాయులు



గజపతినగరం: ఎంఈఓ విమలమ్మతో ఉపాధ్యాయులు



శృంగవరపుకోట: నియామక పత్రాలతో ఉపాధ్యాయులు, ఎంఈఓ సత్యనారాయణ

శృంగవరపుకోట: 1998 డీఎస్సీలో క్వాలిఫై అయికూడా తాము ఉద్యోగాలు పొందలేదని, ఎంతోమంది ముఖ్యమంత్రులు మారినా మాతల రాతలు మారలేదని, ఇన్నాళ్లకు సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి న్యాయం చేశారని, ఉపాధ్యాయులుగా నియమితులైన 1998 డీఎస్సీ అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేశారు. మండలానికి కేటాయించిన 12 మంది ఉపాధ్యాయులకు ఎంఈఓ పి.సత్యనారాయణ మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం నియామక పత్రాలు అందజేశారు. విధుల్లో చేరిన ఉపాధ్యాయులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల కోరిక నెరవేర్చిన సీఎం జగన్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, సీఆర్పీలు, సంతగవిరమ్మపేట ఉపాధ్యాయుడు బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

తమను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు..

గజపతినగరం: 1998 డీఎస్సీలో క్వాలిఫై అయినా తమకు ఆనాటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని...ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని, సీఎం జగన్ తమను ఆదుకుని ఉపాధ్యాయులుగా పోస్టింగ్ ఇచ్చారని మండలంలో వివిధ పాఠశాలల్లో బాధ్యతలు తీసుకున్న తొమ్మిది ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మండల కేంద్రంలో ఎంఈఓ విమలమ్మను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌కు తమ కృతజ్ఞతలు తెలపాలని ఎంఈఓను కోరారు.

విధుల్లో చేరిక

వేపాడ: 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ముగ్గురిని మండలానికి విద్యాశాఖ కేటాయించిందని ఎంఈఓ జి.శ్రీదేవి గురువారం తెలిపారు. నూతన ఉపాధ్యాయులు బంగారయ్యపేట, రాయుడుపేట, బానాది పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారు.

15న ఉపకరణాల ఎంపిక గుర్తింపు శిబిరం

- సమీక్ష నిర్వహించిన జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: విభిన్న ప్రతిభావంతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉపకరణాలను పంపిణీ చేస్తున్నాయని, చీపురుపల్లి నియోజకవర్గస్థాయి ఎంపిక శిబిరం ఈనెల 15న గరివిడి శ్రీరామ్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్టు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ సీఈఓ కె.రాజ్‌కుమార్, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, వయోజనుల సంక్షేమశాఖ ఏడీ జగదీష్, నాలుగు మండలాల ఎంపీడీఓలతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ 15న ఉద యం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిబిరం ఉంటుందని, నియోజకవర్గంలోని విభిన్న ప్రతిభావంతులంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆలిమ్ కో సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఏ ఉపకరణాలు అవసరమో గుర్తిస్తారని చెప్పారు. మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, చంక కర్రలు, రోలేటర్స్, వినికిడి మెషీన్లు, కృత్రిమ కాళ్లు, కాలిఫర్స్, వాకింగ్ స్టిక్స్, సీపీ చైర్, బ్యాటరీ ఆపరేటెడ్ మూడు చక్రాల సైకిళ్లు, మానసిక ప్రతిభావంత పిల్లలకు ఎంఎస్ఐఈడీ కిట్లు, లెప్రసీ సోకిన వారికి ఏడీఎల్ కిట్లు పంపిణీ చేస్తారని వివరించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంపీడీఓలు తీసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. శిబిరానికి వచ్చే వారు ఏయే ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల ఎంపీడీఓలు కె.రామకృష్ణరాజు, జి.భాస్కరరావు, రామకృష్ణ, కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చనుమల్లు రమణ, దన్నాన జనార్థన పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాలిటిక్స్ విభాగం నేతృత్వంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు.ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు, అధ్యాపకులు, విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేడ్కర్ దళిత, నిమ్న, బడుగు, బలహీన వర్గాల వారి ఉన్నతి కోసం రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు ఏర్పాటు చేసి, వారి శ్రేయస్సు కోసం కృషి చేశారని అన్నారు.

రీసర్వేతో భూసమస్యలకు చెక్

బొండపల్లి: రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న భూరీసర్వేతో చెక్‌పడనుందని బొండపల్లి, గంట్యాడ తహసీల్దార్‌లు శ్రీనివాస్ మిశ్రా, ప్రసన్న రాఘవ అన్నారు. బొండపల్లి మండలంలోని కనిమెరక గ్రామంలో గురువారం నిర్వహించిన డ్రోన్ సర్వేను తహసీల్దార్ శ్రీనావాస్ మిశ్రా ప్రారంభించగా...గంట్యాడ మండలం కొఠారుబిల్లిలో సర్వే రాళ్లు పాతే పనులను తహసీల్దార్ ప్రసన్నరాఘవ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రారంభించారు. సర్వేకు, హద్దురాళ్లు పాతే పనులకు రైతులు సహకరించాలని వారు కోరారు. కనిమెరక సర్పంచ్ సిరిపురం ఆదినారాయణ, బొడసింగిపేట వైఎస్సార్‌సీపీ నాయకులు బోడసింగి జగదీశ్వరరావు ,పంచాయతీ కార్యదర్శి సత్యవతి, గంట్యాడ మండల సర్వేయర్ అప్పలస్వామి పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

బొండపల్లి: ప్రతి రైతూ తమ పొలంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏఓ గోవిందమ్మ సూచించారు. భూసార వారోత్సవాల్లో భాగంగా ఎం.కొత్తవలస గ్రామంలోని రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే)లో మండలంలోని అన్ని ఆర్బీకేల్లో పని చేస్తున్న వీఏఏలు, వీహెచ్ఏలకు భూసార పరీక్షలతో పాటు,మట్టి నమునాలు సేకరణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వారం రోజుల పాటు ఈ అవగాహన సదస్సులు నిర్వహించి, తర్వాత క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని వీఏఏలు, వీహెచ్ఏలకు ఆమె సూచించారు. ఏఓ పి.వి.మల్లికార్జునరావు, టెక్నికల్ ఏఓ లోకేష్, ఉద్యానవనశాఖ అధికారి రాజశేఖర్, ఏఈఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



చీపురుపల్లిరూరల్: దేవరాపొదిలాంలో సీసీ కాలువ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు



చీపురుపల్లిరూరల్: నిమ్మలవలసలో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని దేవరాపొదిలాం , నిమ్మలవలస పంచాయతీ గుణిదాం గ్రామంలో అభివృద్ధి పనులకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఎంపీటీసీ అధికార్ల శ్రీనుబాబు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరాపొదిలాంలో సీసీ కాలువ నిర్మాణానికి ఎంపీ నిధులు రూ.5 లక్షలు, గుణిదాంలో పైపులైన్ కల్వర్టు నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ. 2లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగం గా గ్రామాల్లో కోట్ల రూపాయలతో ఇంటింటి కుళాయిల ఏర్పాటు పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేయిస్తున్నాయని తెలిపారు. నాయకులు ఇప్పిలి తిరుమల, లక్ష్మణ, పెద్ది గోవింద్, గురునాయుడు, తమ్మిన కృష్ణారావు, రామకృష్ణ ,బాషా, రాము తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, కాలువ నిర్మాణానికి...



శృంగవరపుకోట: కాలువ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు

శృంగవరపుకోట: పట్టణంలోని కళింగెడ్డ వద్ద కాపువీధిలో సీసీ రోడ్డు, కాలువ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సంతోషికుమారి, ఉపసర్పంచ్ ఎం.కుమార్, ఈఓ పాత్రో తదితరులు గురువారం భూమిపూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3లక్షలు ఈ పనుల కోసం కేటాయించినట్టు సర్పంచ్ చెప్పారు వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కె.ఈశ్వరి కె.భారతి, పుణ్యగిరి ట్రస్టుబోర్డు చైర్మన్ పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి



కొత్తవలస: పాదచారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న సీఐ బాలసూర్యారావు



బొండపల్లి: దేవుపల్లిలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు

కొత్తవలస: ఎండల తీవ్రత నేపథ్యంలో పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు రావాలని సీఐ ఎస్.బాలసూర్యారావు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్.కోట రోడ్డులోని బస్సు షెల్టర్ వద్ద గాయత్రీ మిల్క్ ఫుడ్స్ యజమాని కె.మురళీమోహన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో ఇప్పటికే ప్రభుత్వ అధికారులు చలివేంద్రాలను ఏర్పాటు చేశారని, యువత కూడా బాధ్యత తీసుకుని ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా ఎక్కడ బడితే అక్కడ తాగునీరు అందుబాటులో ఉంచాలని పిలుపునిచ్చారు. పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

దేవుపల్లిలో..

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామంలో రాపాక అప్పలకొండ జ్ఞాపకార్థం ఆమె భర్త అప్పలనాయుడు బజార్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎంపీపీ చల్లా చలంనాయుడు గురువారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీపీ అన్నారు. సుమారు రెండు నెలల పాటు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కొనసాగించనున్నట్టు నిర్వాహకుడు తెలిపారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

గజపతినగరం: మండలంలో శుక్రవారం నుంచి ఈనెల20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్టు స్థానిక అగ్నిమాపకశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో అగ్నిప్రమాదల నివారణ, ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. వారోత్సవాలను అంతా విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల నినాదం.. 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజలంతా జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి...సంక్షేమం కొనసాగాలని కోరుకుంటున్నారని, గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు గ్రహించారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనతో నేడు ప్రజానీకం అంతా 'మా నమ్మకం నువ్వే జగన్' అంటున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్ - మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో ఏడో రోజు గురువారం కొనసాగింది. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, పథకాల కోసం ఎవరికైనా లంచం ఇవ్వాల్సి వచ్చిందా తదితర ప్రశ్నలు వేసి ప్రజల అభిప్రాయాలు సేకరించారు. పథకాల కోసం ఏ ఒక్కరికీ రూపాయి లంచం ఇవ్వలేదని, పారదర్శకంగా పథకాలు అందుతున్నాయని ప్రజలు నాయకులకు తెలిపారు. ప్రజల అనుమతితో వారి ఇళ్లకు 'మానమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లు అతికించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: రాజుపాత్రునిపాలెంలో ఓఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



శృంగవరపుకోట: కొత్తపాలెంలో పథకాల అమలుపై సర్వే చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



చీపురుపల్లిరూరల్: నిమ్మలవలసలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, గృహసారథులు



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం శివరాంలో పథకాలను వివరిస్తున్న నాయకులు



వేపాడ: కె.ఆర్.పేటలో నిర్వహించిన కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు



బొండపల్లి: గొట్లాంలో పథకాలపై సర్వే చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రమణ, నాయకులు తులసీరాం



బొండపల్లి: జి.పి.అగ్రహారంలో పథకాలను వివరిస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్ రఘు,నాయకులు



మెరకముడిదాం: సాతాంవలసలో నిర్వహించిన కార్యక్రమంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు



చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలోని బజారు వీధిలో పథకాలను వివరిస్తున్న నాయకులు



దత్తిరాజేరు: వింధ్యవాసిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సర్పంచ్ చంద్రశేఖర్